*ప్రేమాయణంలో పిడకలవేట, దాగుడుమూతల దొంగాట!*

# ప్రేమాయణంలో పిడకల వేట

పి.వి. రెడ్డిశాస్త్రి

**ఒకవాడు సాయంకాలం అతగాడ్ని తీసుకొచ్చి పరిచయం చేశాడు అన్నయ్య. అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలు బంగారు రంగులో బాల్కనీ అంతటా పడుతున్నాయి.**

దూరంగా కనిపిస్తున్న చిక్కని తోటల్లో అప్పుడే చీకటి ప్రవేశించేసి నట్టుగా కనిపిస్తోంది. ఈజీఛేర్ లో కూర్చొని ఏదో ఆలోచిస్తున్నాను.

అదిగో ఆ సమయంలో అతగాడ్ని నా దగ్గరకు తీసుకొచ్చాడు అన్నయ్య. తీసుకొచ్చి "ఈయనే శర్మ అంటారు" అని పరిచయం చేసేడు. నమస్కారం చెప్పి అతనివైపు చూశాను. చాలా తెల్లగా వున్నాడు. దట్టంగా జుట్టు.... నూనె రాయక పోవడంవల్ల కాబోలు....జుట్టంతా చింపిరిగా వుంది. నాకు ప్రతి నమస్కారం చెప్పేసి అతనికళ్ళు వెంటనే తోటవైపు చూట్టం మొదలెట్టాయి. నా వైపు చూడ్డం లేదని తెలిసి కాబోలు, నేనే అతడ్ని కాస్త పరిశీలనగా చూసేను. మొత్తానికి మనిషి చాలా అందమైనవాడే.



మొగాళ్ళంటే ఎందుకోగాని నాకు అసహ్యం, భయం పట్టుకున్నాయి. అయితే దానికి కారణాల్లేకపోలేదు. నాకు పన్నెండేళ్ళు వచ్చినాటి నుంచి, మొగాళ్ల నా వైపు ఆశగా చూడ్డం నాకు తెలుసు. అంతకు ముందు కూడా చూస్తునే వుండేవాళ్ళేమో! కాని నేను బాగా చిన్న పిల్లగా ఉన్నపుడు నన్ను గురించి వాళ్ళు చేసే వర్ణన మరోరకంగా వుండి. సున్నితంగా వినసొంపుగా ఉండేది. "పరిమళ చాలా అందమైన పిల్ల సుమీ బావా!" అని మా మేనమామ నాన్నగారితో అంటుండేవాడు. ఆ మాట





# కాయకల్ప చికిత్స

ఈ చికిత్సవలన 3 లేక 4 మాసములలో జుట్టు రాలిపోవుట ఆగిపోయి, దట్టముగా వెంట్రుకలు పెరుగును. అకాలములో నెరసినవెంట్రుకలు నల్లబడును. చత్వారం తొలగిపోయి కండ్లజోడుతో నిమిత్తములేకుండామంచి చూపు వచ్చును. కదలిపోయిన పండ్లు మరల బిగిసిపోవును. తల్లి గర్భమునుండి జన్మించినప్పుడు దేహమునకు ఏ రంగు వున్నదో మరల ఆ రంగువచ్చి సౌందర్యము అభివృద్ధియగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రూ. 4-00లు యం.ఓ. పంపవలయును.

మేనేజరు

శ్రీ యోగాశ్రమ్,
పెదవాల్తేరు,
విశాఖపట్టణము-17.


వినగానే నేను పొంగిపోయేదాన్ని. ఎంచేతంటే వ్యాపారం నెపంతో దేశదేశాలు తిరిగివచ్చిన ఘనుడతగాడు. అందాలు నాడెం చెయ్యడంలో ఆయనది అందెవేసిన చెయ్యని మా నాన్నగారు గట్టిగా అని గొల్లున నవ్వేవారు - మా అమ్మ ముందు. మా అమ్మ మూతి ముడుచుకొనేది — "మా అన్నయ్యని మీరేం ఎత్తిపెట్టక్కర్లేదులెండి" అని అక్కసుగా జవాబు చెప్పేది. అయితే ఈ సంభాషణలలోని గూఢార్థాలు నాకప్పట్లో తెలిసేవికావు. తెలిసిందల్లా ఒక్కటే- మావయ్యకి అందమంటే ఏమిటో బాగా తెలుసు. అలాంటాయన నన్ను మెచ్చుకున్నాడని అందుకే పొంగిపోయేదాన్ని మావయ్య "పరిమళ చాలా అందమైన పిల్ల బావా!" అంటుంటే. తరువాత్తర్వాత మావయ్యంటే చిరాకు, అసహ్యం కలగడం ప్రారంభించేయి.

మా నాన్న. అమ్మలకి నేనొక్కర్తినే కూతుర్ని కావడంతో బాగా ముద్దుచేసేరు. పైగా డబ్బున్నవాళ్ళ ఇళ్ళల్లో షోకులకిచ్చే ప్రాధాన్యత సిగ్గు, లజ్జలకివ్వరనే విషయం అందరికీ తెలిసిందే. నాకు పధ్నాలుగు పదిహేనేళ్ళ వయసొచ్చినా పొట్టి పరికిణీలు, బిగుతుగాపట్టే గౌన్లు అవీ వేసుకునేదాన్ని. నాకది ఎబ్బెట్టుగా కనిపించేది కాదు పైగా డబ్బున్న వాళ్ళంతా పిల్లల్ని హోదా స్కూళ్ళకే పంపిస్తారుకదా! అలాంటి స్కూళ్ళలోని పిల్లలంతా నా మాదిరిగానే డ్రెస్సు వేసుకునేవారు. నా డ్రెస్సు మగాళ్ళని వెర్రెత్తిస్తుందనే వూహకూడా నాక్కలిగేది కాదు. నా అందం ఏమిటో, నా దుస్తులు తెచ్చిపెట్టే ముప్పేమిటో మావయ్య ద్వారానే మొదటిసారిగా తెలిసొచ్చింది.

ఆ వేళ స్కూల్లో ఫంక్షన్. నాకు బాగా నచ్చిన డ్రెస్‌వేసుకొని మిగిలిన షోకులు చేసుకుంటున్నాను. డ్రెస్సింగ్ టేబిల్ దగ్గరకూర్చొని. గదిలోకి మావయ్య ప్రవేశించడం అద్దంలో కనిపించింది. ఎప్పుడూ చూస్తున్న మావయ్యేకదా అని. అమాయకంగా అతనివైపు తిరిగి డ్రెస్ ఎలా ఉందని అడిగేను. "అలా కూర్చొని ఉంటే నేనేం చెప్పగల్ను? ఏదీ యిలా వెలుతురులోకివచ్చి నిలబడు చూద్దాం" అన్నాడు. డ్రెస్‌మీద ఒపీనియన్ రాబట్టాలనే ఆశతో ఉన్నానేమో వెలుతురులోకి వెళ్ళి నిలబడ్డాను. అదేదో మతిపోయిన వాడిలా మావయ్య తదేక ధ్యానంతో నావైపు చూశాడు. అతని చూపులు, మారుతున్న ముఖం చూడగానే నాకు కొత్తరకం ఆలోచన్లు వచ్చాయి. అతని కళ్ళు నా డ్రెస్‌మీద లేవని, మరి వేటికోసం దాహంగా వెతుకుతున్నాయని నాకు తెలిసొచ్చింది. చటుక్కున వెనక్కి తిరిగిపోయేను. కోపంతో నా ముఖం ఎర్రబడిపోతున్నట్లు నాకే అనిపించింది.

"వాట్ గాడ్....డోంట్యూ లైక్టునో మై ఒపీనియన్?" అన్నాడు మావయ్య వెనకనుంచి. అంటూ దగ్గర కొచ్చి "యూ ఆరె డార్లింగ్" అన్నాడు. అలా అంటున్నపుడు భుజంమీద చెయ్యివేశాడు. పెనుప్రళయంగా వచ్చిన కోపంతో సర్రున చెయ్యితోసేసి, గబగబ బయటికి వెళ్ళిపోయేను. ముగ్గుబుట్టలా బుర్ర, మాగిపోయిన పండులా మొఖం, పండిపోయినమీసాలు—ఓల్డుఫూల్! వీడికూ్కడా యిలాంటి బుద్దేమిటి? పైగా ఐకెన్ వెల్ బీ హిజ్ గ్రేండాటర్. అదిగో మగాళ్ళమీద చికాకు కలగడానికి ముహూర్తం ఆ రోజే జరిగింది. ఆ తరువాజ్జరిగిన ఎన్నో ఇన్సిడెంట్స్ యీ చికాకును మరింత బలపరిచేయి.

నేను చాలా అందమైన దాన్ననే సంగతి నాకు బాగా తెలుసు. అద్దంలో నా ఆకారం చూసుకొని నాకు నేనే తన్మయత్వం చెందిన సమయాలెన్నో వున్నాయి. "మరింత అందమైన ఆడదానివైతే ఏ మగాడు నీకేసి చూడకుండా వుంటాడు?" అని ప్రశ్నించొచ్చు ఎవరైనా, నిజమే చూడొచ్చు - కేవలం చూడ్డమే వుద్దేశం అయితే- అందాన్ని సరియైన ధోరణిలో చూసి మెచ్చుకుంటే నాకూ ఆనందమే. కాని ఈ చూడ్డం, మెచ్చుకోడాలతో ఆగిపోదుగా భాగోతం! అందమైన ఆడపిల్లనికూడా అల్లరి పెట్టాలనే ధోరణి కనపరుస్తారే ఈ మగవాళ్ళు! అదిగో ఆ ధోరణి చూస్తేనే నాకు అసహ్యం, వెర్రికోపం ఎత్తుకొచ్చేవి. 'నా విషయంలో చిన్నాపెద్దా అంతా ఒక్కలాగే ప్రవర్తించేవాళ్ళు. వయసులో వున్న కుర్రాళ్ళు చేసే అల్లరి అందరికీ తెలిసిందే- యీలలు వేయడం, ఎవరి మీదనో పెట్టి మాటలు విసరడం, ఒంటరిగా వెళుతుంటే గోల చేయటం- యిలాంటి అల్లరి. అదిసరేగాని పెళ్ళాం పిల్లలు, సంసారాలు వున్న వెధవలకూ్కడా తెగుళ్లు పుట్టుకురావడం గొప్ప అసందర్భంగా కనిపించేది.

ఒకసారి కాలేజీలో ఏదో ప్రాక్టికల్స్ చేస్తున్నాను. లేబ్‌లో అప్పటికే అంతా వెళ్ళిపోయారు. నాకు ప్రాక్టికల్ పాడయి

వెనక్కి వుండిపోవలసివచ్చింది. మా హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటు వెనకనుంచి వచ్చి "వాట్ పరిమళా, ఏమిటింకా డిసెక్షన్ పూర్తికాలేదా? ఏదీ ఎందాకా వచ్చిందో చూడ్నీ" అంటూ వెనకనుంచి నా మీదగా వంగి టేబిల్ మీదవున్న కప్పని చూస్తున్నాడు. వాడి చెమట వాసన తగిలి నాకు చికాకెత్తిపోతోందప్పుడే. ఉన్నట్టుండి అమాంతం నన్ను వెనుకనుంచి కావులించేసుకొని నా బుగ్గని ముద్దాడాడు. వాడికి ఏ నాలుగేళ్ళో, ఐదేళ్ళో సర్వీసు వుంది. నా వయసు కూతుళ్ళున్నారు. మద్దిరోల్లాంటి పెళ్ళాంవుంది. వాడి చెర్మం వలిచేసినా తప్పుందంటారా? సరే పక్కనే జార్‌లో ఫార్మలిన్ వుంది- అది వాడి ముఖంమీద కొట్టేననుకోండి! ఏదో బ్రహ్మాండమైన ఫినామినన్ అబ్జర్వ్ చేస్తుంటే, చెయ్యి తగిలి పక్కనున్న జార్ పగిలి ఫార్మలిన్ ముఖంమీద పడిందని పరామర్శ చేసిన లెక్చెరర్లకు చెప్పుకొని సానుభూతి సంపాదించుకున్నాట్ట ముసలి పీనుగ. ఇది జరిగిన కొన్నాళ్ళకి మరో కుర్ర లెక్చరర్— అతనికి అంతకు ముందు సంవత్సరమే పెళ్ళయింది— ఆయనేం చేశాడో తెల్సా! నన్ను పెళ్ళి చేసుకుంటానని చెప్పేడు — ఎవరూ లేని సమయం చూసుకొని. వెధవ్వేషాలేస్తే మా నాన్నతో చెప్పి షూట్ చేయించేస్తానని చెప్పేను. మా నాన్నకి వేటంటే యిష్టమనీ, గురితప్పకుండా కాల్చగలడనీ, ఒకటో రకం రివాల్వర్ ఆయన దగ్గరుందని.... పాపం అతగాడికి తెలిసుంటుంది, ఇహనా జోలికి రావడం మానేశాడు. ఏతావాతా చెప్పొచ్చేదేమిటంటే........ వయసు, అనుభవం, చదువు, సంస్కారం అనే ముసుగులు వేసుకున్న యిలాంటి పెద్దమనుషులే నా మీద పిచ్చి పిచ్చి వ్యామోహాలు పెంచుకుంటున్నారే - మరి వయస్సు కుర్రాళ్ళని అనేం ప్రయోజనం? మరింక నాకు చదువంటే విరక్తి, మగాళ్ళంటే ద్వేషం పుట్టుకొచ్చేయి. ఈ అందం యెందుకిచ్చావురా దేవుడా అని అనుకుంటాను. గుమ్మందిగి వీధిలోకెడితే నేను కనబడేనరికి నాలికలు బయటపడేసి, చచ్చిపోతున్నవాళ్ళలా కంటి గుడ్లు స్థిరంగా వుంచేసి, ఉత్త జడ్డి వెధవల్లా ప్రవర్తించేవాళ్ళు చాలా మంది. మరికొందరు ఘరానాగా మసులుకుంటూ దొంగచూపులు విసురుతుండేవారు. చివరికి మరీ బాధలు పడలేక కాలేజీ మానుకున్నాను.

ఇదిగో యిలాంటి సమయంలో శర్మని

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు
★ ఫుల్ వాయిల్, హాఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
గవర్నరుపేట విజయవాడ-2.




పండు వెన్నెలలా పరవశింప జేసే
మల్లాది వెంకట కృష్ణమూర్తి రచనలు




దూరం ....... 12-00
ఎన్నో వందల మైళ్ళ దూరంలో వున్నా, ఎన్నడూ ఒకరినొకరు చూసుకోక పోయినా పృథ్వీరాజ్, సువర్చల గుండె తలుపుని ఎలా తెరవగలిగాడు! చదవండి!




నీతిలేని మనుషులు...10-00
బ్రహ్మదేవుడు కొనుప్పు నొప్పులను మొగాళ్ళనించి ఆడవాళ్ళకి బదిలీ చేసిన జోకు తెలుసా? నీతిలేని మనుషులు చదవండి! మీకే తెలుస్తుంది_

* పుస్తకం ధర M.O. చేయండి!
నవసాహితీ బుక్ హౌస్
ఏలూరురోడ్, విజయవాడ-2




రిజిస్ట్రేషన్ ఆర్. ఎం. పి.
బి.ఐ.ఎం.ఎస్. /బి.వి.ఎం.ఎస్.
మార్గదర్శక వివరాలకు వ్రాయండి.
REGISTRATION INSTITUTE
(OPP. CHAWLA ELECTRONICS)
D-31, LAXMI NAGAR, DELHI-92

జాలిమ్ లోషన్
గజ్జి తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరుకును
ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మ వ్యాధులకు పోష్టు ద్వారా వరి బీజం(బుడ్డ) ఇస్నోఫిలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ(గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు.A.P.

ప్రవేశపెట్టేడు అన్నయ్య. "వీధిలోకి ఎప్పుడైనా వెళ్తే తారసపడే మామూలు భాగోతం యిక నిత్యం ఇంట్లోనే ప్రాప్తం' అనుకున్నాను నాలో నేను. కాని పాపం శర్మ అలాటివాడు కాదనిపించింది కొన్నాళ్ళు పోయాక.

నా కళ్ళకి అతగాడు అందంగానే కనిపించినట్టు యింతకు ముందే చెప్పేను. అయితే మగాళ్ళ మీద కోపం కొద్దీ 'తెల్ల ఎలుగుబంటి' అని మనసులోనే కితాబిచ్చా నతగాడికి. కాని ఎంచేతనోగాని క్రమేపి ఈ యెలుగుబంటంటే మంచి వుద్దేశం రావడం మొదలైంది. శర్మ మితభాషి కాడు. అసలు భాషి కాడు.... మూగవాడిలా కూర్చుంటాడు. లేదా ఎక్కడో దూరంగా మసకమసకగా కనిపించే కొండలవైపు చూస్తూ కూర్చుంటాడు. వెలుతురుబాగా వున్న సమయంలో మైక్రోస్కోపు ఒకటి పెట్టుకొని అందులో ఆకులు, నాచు మొక్కలు, ఇంకా ఏవేవో అడ్డమైన గడ్డి మొక్కలు చూస్తూ, నోట్సు రాసుకుంటూ కూచుంటాడు. ఏదో ఆకులకి సంబంధించిన విషయంమీద ఆయన పరిశోధన సాగిస్తున్నాట్ట. అప్పుడే ఆయనగారా విషయంమీద పరిశోధన చేసి డాక్టరేట్ పుచ్చుకున్నాట్ట. ఈ పరిశోధన ఆయన అధిరోహించాలని చూస్తున్న మరో మెట్టట.

అతిథి కదా మరి- ఇతగాడికి అప్పుడప్పుడు కాఫీలు, టీలు యిచ్చే బాధ్యత నామీద పడింది. నేనెప్పుడు కాఫీ తీసుకెళ్ళినా, ఒక క్షణంపాటు నావేపు వెర్రివాడిలా చూసేవాడు. నావేపు వెర్రిగా చూసిన మగాళ్ళంతా గుర్తుకొచ్చి "ఛీ వీడూ అలాంటి వెధవేనా" అనిపించేది. మరుక్షణంలో అభిప్రాయం మార్చుకోవలసి వచ్చింది. నన్ను పోల్చుకోలేక అలా చూసినట్లు ఆలోచనలో తను చాలాదూరం నుంచి ప్రయాణంచేసి యిప్పుడే ఈ లోకంలోకి తేరుకున్నట్టు నటించి "హల్లో మీరా! సారీ - అయామ్ గివింగ్యూ ఆల్ దిస్ ట్రబుల్" అనో, అలాటిదే మరో మాటో అనేవాడు. "నెవర్ మైండ్" అనేదాన్ని. పోనీ కాఫీ కప్పు అందుకుంటున్నప్పుడు కూడా తేరిపారి చూడ్డంలాంటి వేషాలుండేవా? అబ్బే. ఎటో చూస్తూ కాఫీ కప్పు అందుకోబోయేవాడు. కప్పుగాని కింద పడితే కాఫీ పోవడం, కప్పు పగలడం. బోలెడు సారీలు—యివన్నీ యెందుకులేఅని నేనే కాఫీ కప్పుని చేతికందిచ్చేదాన్ని. "థాంక్స్"తో కాఫీ ఘట్టం ముగిసేది.

ఈ రకంగా సాగి కొన్నాళ్ళకి నాకు బాగా చికాకు కలిగింది. అంతే కాదు- ఈ శర్మ నన్ను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తున్నట్టి అనుమానం కలిగింది. బోలెడు మాటలెందుగ్గాని మరో పది రోజులు గడిచేసరికి అతనంటే ఓ సదభిప్రాయం కలిగింది. పూర్వకాలం ఋషీశ్వరుల సంగతి నాకు తెలీదు గాని. ఈ కాలంలో ఈ శర్మ అనే మహానుభావుడు నాకు ఋషీశ్వరుడిలా కన్పడ్డాడు. పూర్వం ఋషీశ్వరులు గడ్డాలు, మీసాలు పెంచేవారు. హిప్పీ స్టైపులో ఈ శర్మగారున్నూ మీసాలు, జుట్టూ పెంచేరు. మరి ఋషీశ్వరులునారవస్త్రాలు ధరిస్తే, ఈయన పాలిష్టర్ వస్త్రాలు ధరిస్తున్నారు. మునీశ్వరుల్లాగే ఈయనకూడా మౌనముద్రలోనే వుంటూ వుంటారు. వారు నిత్యం దైనందిన జీవితంపై కనీసపు ఆసక్తి కనపరిచి, దైవధ్యానంలో గడిపితే యితగాడు మొక్కలు, గడ్డి మొదలైనవాటి పరిశోధనా ధ్యానంలో మునిగి వుంటారు. రంభాది దేవ వేశ్యలు కూడా మునీశ్వరుల ధ్యానాన్ని భంగం చేయలేకపోయేరు. మరి నాలాటి అందగత్తె కూడా యితగాడ్ని కదలించలేకపోయింది. ఈ రకంగా నాలో నేను తర్జన భర్జనలు జరిపి, చివరికి శర్మగారి ముందు నా ఓటమిని అంగీకరించాను మనస్సులో.

మరో పది రోజులైంది. శర్మగారిలో మాత్రం ఏ మార్పూ లేదు. పూర్వాశ్రమంలో నన్ను ప్రేమించిన వృద్ధులూ, యువకులూ ఒక్కసారిగా గుర్తుకొచ్చేరు. మా హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్, కుర్ర లెక్చెరర్, కాలేజీ కుర్రాళ్ళు తదితరులు. వాళ్ళకంటె అన్నిటా యితనికి యెక్కువే అర్హత లున్నాయి. డాక్టరేట్ డిగ్రీ, బోలెడు డబ్బు, ఇంకా పెళ్ళికాకుండా వుండడం, హిప్పీవేషం— ఇవన్నీ వుండి ఈ మనిషి యెంచేత చెప్మా వులకడు, పలకడు? నాకో పెద్ద అనుమానం వచ్చింది కొంపతీసి....ఉప్పెనలాంటి నవ్వొచ్చింది సరే, అలాటి ఆలోచన రానేకూడదు. రాగానే యిక అదేంవిటోగాని ఈ శర్మని అల్లరిపెట్టాలనేసంకల్పం పుట్టుకొచ్చింది. ఆలోచిరచి ఓ పథకం సిద్ధంచేశాను. "శర్మగారూ మీరంటే చచ్చేంత ప్రేమగా వుంది. నన్ను పెళ్ళి చేసుకోరూ?" అని అడిగి అతగాడు చెప్పలేనంత గాబరా పడిపోతూ వుంటే చూడాలని కోర్కె కలిగింది. అల్లరి చెయ్యాలని నిశ్చయించుకున్నాక ఏ విధంగా ఆరంభించాలన్నది సమస్య కాదు. సాయంకాలం టీతీసుకెళ్ళినపుడుసీరియస్‌గా అడిగేసి చూడొచ్చు తమాషా — ఎటొచ్చి నవ్వురాకుండా జాగ్రత్తపడాలి. అయితే, తీరా సాయంకాలం టీ తీసుకెళ్ళే

సరికి మనిషి లేడు. "ఏఁవిటి చెపా్మ. ఎన్నడూ, ఎక్కడికీ కదలని మనిషి ఎటు వెళ్ళాడో!" అని నాలో నేను తర్కించుకొని కాసేపాగితే వస్తాడేమోనని వెయిట్ చేశాను: బాగా పొద్దు పోయిందిగాని, ఆయనగారి దర్శనం మాత్రం కాలేదు.

సర్లే ఇది పద్ధతి కాదు, కాస్త స్ట్రాంగ్ డోస్‌తోనే ప్రారంభిద్దాం వ్యవహారం అని నిర్ణయం తీసుకున్నాను. తీరా పెళ్ళి చేసుకోమని అడగ్గానే ఒకవేళ ఎగిరి గంతేసి "అందుకోసఁవే చూస్తున్నాను సుమా. తప్పకుండా పెళ్ళి చేసేసుకుందాం. నా నటనంతా నిన్ను ముగ్గులోకి దింపడానికి వేసిన యెత్తుగడ తప్ప మరొహటేంకాదు" అని ఆయనగారు చల్లగా సెలవిస్తే ఏం చెయ్యాలి? ఏం చెయ్యడఁవేవిటి? ఒప్పేసుకోఁవడవే. చెప్పొద్దూ—యింతకంటే మంచి మొగుడు వస్తాడని ఏఁవిటి రుజువు? అంచేత యెటు తప్పి యెటొచ్చినా తట్టుకోడానికి అన్నివిధాలా సిద్ధం చేస్కొని మరీ సెకెండ్ క్యాంపెయిన్ స్టార్ట్ చేసేను.

కాస్త కాస్త చీకటిపడుతోంది. శుభ్రంగా స్నానం చేసి, తెల్లటి చీర కట్టుకొని, మెరిసిపోతూ మేడమీదికి వెళ్ళేను. శర్మగారు ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. ఆయన ముందునుంచి నడిచి డాబా మీదికి వెళ్ళి పిట్టగోడ నానుకొని నుంచున్నాను. వెన్నెల్లో అందంతో మెరిసిపోతున్నట్టుగా నాకే అనిపించింది. చుట్టూరా తోటా, చిరువెన్నెల, ప్రశాంతత, కమ్మని పువ్వుల వాసనలు- యివేవీ నాకసలు తెలియడవే లేదు. తెలుస్తున్నదల్లా ఒకే ఒక ఆలోచన. "ముందునుంచే నడిచి వచ్చేను. డాబామీద ఏకాంతంగా వున్నాను. ఈ శర్మ అనే మృగానికి యిప్పటికేనా బుద్ధి చలించి నా దగ్గరకొచ్చే అవకాశం వుందా? లేక నా అనుమానమే కరక్టా?" అని. పావుగంటయింది. అరగంటయింది. వెన్నెల కృంగిపోతోంది. అల్లరి చేద్దామన్న వుత్సాహం తగ్గిపోతోంది. ఆకలి వేసేస్తోంది. నీరసం వచ్చేస్తోంది. అయినా ఈ ఘటం కదిలివచ్చే సూచనలేవీ కన్పించడం లేదు. చెప్పలేని నిస్పృహ కలిగిందెందుకోగాని. లాభంలేదు. కిందికెళ్ళిపోదాం అనుకుంటున్న సమయంలో శర్మగారి అడుగుల చప్పుడు మెట్లమీద వినిపించింది. మెల్లగా, బరువుగా వచ్చి చివరి మెట్టుమీద నిలబడ్డాడు. మొట్టమొదటిసారిగా నావేపు తదేక ధ్యానంతో చూస్తూ ఉండిపోయాడు. ఏదో చెప్పాలని వుండి చెప్పలేక తంటాలు పడుతున్నట్టనిపించింది. చివరికి నేనే చొరవ తీసుకొని "ఏఁవిటి శర్మగారూ,


సెప్టెంబర్ విడుదల

ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆర్. సంధ్యాదేవి

మరో మరపురాని నవల

"సంసార స్వప్నం"

క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ-2.



నూతనయవ్వనం పొందండి: సంతానవంతులు కండి! చర్మవ్యాధులనుండి విముక్తులు కండి!


హస్తప్రయోగమువలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము, అంగము చిన్నదగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మ వ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖి లాడ్జి నందు ఉదయం గం. 9 నుండి సాయంత్రం 6-30 వరకు క్యాంపు గలదు

డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేద భిషక్,

సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్, పార్కు రోడ్డు, గుడివాడ-521 301

ఫోన్స్: 522 & 540 SHAH ADS

చిత్రకళ





స్థాపితం: 1957 ఫోన్ నెం 846 188

మీరు మీ ఇంటి యందుండే తపాలా పాఠములద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును. యావద్భారత దేశము నుండియు విదేశముల నుండియు అనేక మంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభ పద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులు పంపండి.


SANTHANU'S CHITRA VIDYALAYAM (J)
179, Singanna Chetty St, Chintadripet, MADRAS-2.

యిలా వచ్చేరు? గాలి పీల్చుకుందామనీ" అన్నాను అతి సుతారంగా కవ్వించే ధోరణిలో.

మనిషి తడబడ్డాడు. "అబ్బెబ్బే, కాదండి. అదికాదు. కాని, మిస్ పరిమళా, మీకో సంగతి చెబితే కోపం వస్తుందేమో" అన్నాడు నసుగుతూ. "ఒచ్చేడు గురుడు తోవలోకి—అందరి మాదిరిగానే" అనుకున్నాను. అయినా పూర్తిగా బయటపడేటట్టు చెయ్యాలని కాస్త దురుసుగా 'ఏమిటో అంతకోపం తెప్పించే సంగతి' అన్నాను. నా గొంతుకలో దూకుడు వినిపించినట్టుంది. కాస్త తగ్గేడు. ఓ నిమిషం మౌనంగా వుండిపోయి, తర్వాత, "నేను చెప్పదల్చుకున్నది యిక్కడ చెప్పడం సాధ్యం కాదు. మీ కభ్యంతరం లేకపోతే దయచేసి వెలుతుర్లోకి వెళదాం" అని నేను తన వెనకాల వచ్చి తీరాలనే ధోరణిలో కిందికి దిగి వెళ్ళాడు. సరే, ఇంత దాకా వచ్చిన తర్వాత - తాడోపేడో తేల్చుకోవాలనే ధోరణిలో కిందికి దిగివెళ్లాను నేను కూడా. హాల్లో జోడు ట్యూబ్‌లైట్లు మెరిసిపోతున్నాయి కాంతితో. చేత్తో ఏదో పెద్ద ఫైలొకటి పట్టుకుని, గంభీరంగా నిల్చున్నాడు శర్మగారు. పక్కన చిన్న స్టూలు మీద మైక్రోస్కోపు వుంది. ప్రయత్నపూర్వకంగా ముఖం కందగడ్డలా చేసుకుని నిలబడ్డాన్నేను.

శర్మగారు మళ్ళీ నా వైపు తదేకధ్యానంతో చూసి, ఏదో తేల్చుకొన్నవాడిలా మెల్లిగా తల వంకించి, గంభీరంగా యిలా ఆరంభించేశాడు "మిస్ పరిమళా, మీ ఏకాంతాన్ని భంగం చేసినందుకు మన్నిస్తారు కదూ! మీతో ఏనాడూ మాట్లాడలేదు వివరంగా— అంచేత గాబరాలో ఏదైనా అనేసివుంటే మరోలా అనుకోకండి. అసలు సంగతేమిటంటే నా మనసులో కల్గిన ఒక గొప్ప సంతోషం యెవరితో పంచుకోవాలా అని ఆలోచించి, చివరికి మీకు చెప్పుకోవాలని నిశ్చయించుకున్నాను. మీరు క్షమిస్తానంటే" అని ఆగాడు. ఆగి నా ముఖంలోకి చూస్తూ భావాల్ని చదవడానికి ప్రయత్నం చేశాడు. బాగానే నరుక్కొస్తున్నాడు. ఆఖరి నిమిషంలో బైటపడిపోకూడదని నిశ్చయించుకుని మరింత చిరాగా చిరచిరలాడుతూ నిలబడ్డాను. శర్మగారు మళ్ళీ నా వేపు తేరిపార చూసి, ఓ చిన్న నిట్టూర్పు లాంటిది విడిచిపెట్టి, మళ్ళీ వుపక్రమించేడు. "క్షమించండి మిస్ పరిమళా! నా వుద్దేశాల్ని ఎలా సరిగ్గా చెప్పాలో తెలియకపోవడం వల్లనే ఈ రకంగా తికమకగా మాట్లాడుతున్నాను. నేను వచ్చి నెలపైగా అయింది. ఇన్ని రోజులుగా మీరుచూపిన ఆదరాభిమానాలకు కృతజ్ఞుణ్ణి. ఏవిధమైన గొడవలూ లేకుండా నా పని నిరాటంకంగా, ప్రశాంతంగా చేసుకోవచ్చునని హామీ యిచ్చి మీ అన్నయ్య నన్నిక్కడికి తీసుకొచ్చాడు. వచ్చినందుకు నా పని పూర్తి అయింది. నా రిసెర్చిలో ఆఖరిదశ యివాళే పూర్తయింది. ఇంచుమించుగా నా థీసిస్‌కి రఫ్ డ్రాఫ్ట్ కూడా పూర్తయింది. మీ యింటిలాంటి ప్రశాంతమైన ప్రదేశం దొరకడం, మీ ఫేమిలీ మెంబర్సంతా నాకు ఎక్స్‌టెండ్ చేసిన సానుభూతి ముఖ్యంగా మీరు చూపిన సౌహార్ద్రిత యివి లేకపోతే ఈ జన్మకి నా రిసెర్చి పూర్తయుండేది కాదు. అసలు ఈ కృతజ్ఞతలూ అవీ మీ అన్నయ్యకి చెప్పుకోవలసి వుంది. కాని టైముకి వాడిక్కడలేడు. మీ నాన్నగారికి కూడా థాంక్స్ చెప్పుకుంటాననుకోండి. కాని నా ఆనందాన్ని రెడీగా మీరు అప్రిషియేట్ చేయగలరన్న నమ్మకంతో ఈ గొడవంతా మీతో చెప్పుకుంటున్నాను. బోర్ కొడితే చెప్పండి-మానేస్తా. ఇవాళ ప్రొద్దునే అలా కొండలవైపుగా నడుస్తుంటే- ఒక రేర్ స్పెసిమన్ దొరకడంతో నా కంక్లూషన్స్ పూర్తైనాయి. మైక్రోస్కోపులో స్లైడు యింకా అలానే వుంచాను. ఒక్కమారు చూస్తారా-కేవలం నా ఆనందం కోసం-దయచేసి ఒక్కమారు చూడండి" అని స్లైడుని యిల్యూమినేట్ చెయ్యటానికి లైటు వెలిగించాడు. నాకు కోపంతో ఒళ్ళు కుతకుత వుడికిపోతోంది. ఇంతటి అవమానమా? శర్మగాడి నెత్తి బద్దలు కొట్టాలనిపించింది. దగ్గరికి పిల్చి- "దాసరీ, నీ కన్ను గుడ్డి" అన్నాట్ట నాటికెవడో - అలాగే అనిపించింది ఈ శర్మ ఉపన్యాసం. మరి కొంచెం సేపు అక్కడుంటే కోపంతో ఏం చేస్తానో అనిపించి, చరచరా క్రిందికి దిగి వెళ్ళిపోయాను.

ఆ కోపంతో రెండ్రోజులు మేడమీదికి వెళ్ళలేదు. ఏకాంత ప్రదేశంలో జగన్మోహినీ అవతారంలా కనిపిస్తున్న ఆడది ఎదురుగా నిల్చునివుంటే ప్రేమ పురాణం



వల్లించవలసింది పోయి. పరిశోధనా వ్యాసం, మైక్రోస్కోపు, స్లైడులు వీటి గురించి మాట్లాడే మనిషిని తలుచుకుంటే అసహ్యం వేసింది. మూడోరోజు సాయంకాలానికి శర్మగారు వెళ్ళిపోయినట్టు భోగట్టా చెప్పేరు నాన్నగారు. నాతో కనీసం చెప్పనైనా చెప్పకుండా ఎందుకలా దొంగలా జారుకున్నాడా అని ఆలోచించగా నా అనుమానవే కరక్టనిపించి కసిగా నవ్వుకున్నాను.

వారం రోజులు పోయాక నా పేరు మీదుగా కాస్త బరువైన కవరొకటొచ్చింది. యింత పెద్ద ఉత్తరం నాకు రాసిన మహానుభావులెవరా అని చూద్దును గదా- శర్మ మహాశయుడు. గుండెలెందుకో గానీ గబగబ కొట్టుకోవడం మొదలైంది. ఉత్తరం పుచ్చుకొని మేడమీదికి పోయి. శర్మకి బసగా యిచ్చిన గదిలోనే సోఫా మీద కూర్చొని మెల్లగా ఉత్తరం విప్పేను.

మిస్ పరిమళా,

ఈ ఉత్తరం మీకందేసరికి నేను న్యూయార్కు వెళ్ళే విమానంలో వుంటాను. అంచేత ఈ ఉత్తరం మీరు చదివి నన్ను తిడుతూ జవాబు రాయడానికి గాని, లేదంటే శ్రమతీసుకొని మా వూరొచ్చి నన్ను నాలుగు తన్నించడానికి గాని అవకాశం లేదు. కాగాపోగా అసలు సంగతి మీ యింటికి వస్తున్నపుడే ఓ షరతుకి అంగీకరించి మరీ వొచ్చేను. "మా చెల్లెలు చాలా అందగత్తె. దాన్ని చూసి నువ్వు ప్రేమా. గీమా అని కూర్చున్నావంటే నీ థీసిస్ రాయడం జరగదు. పైగా మా చెల్లికి మగాళ్ళంటే ద్వేషం. నువ్వుగాని పిచ్చివేషాలు వేశావంటే - పళ్ళు రాలగొడుతుంది. అదెంతకేనా సమర్థురాలు. అంచేత నీకు గాని, నీ వర్కుగ్గాని ఏ విధమైన ఆటంకం రాని విధంగా నువ్వు మసలుకుంటానంటేనే మా యింటికి రా" అని షరతులు విధించేడు మీ అన్నయ్య. అనువైన జాగా దొరక్క నానా తంటాలు పడుతున్నాను కాబట్టి మీ అన్నయ్య పెట్టిన షరతులకి ఒప్పుకొని వచ్చేను. తొలిసారి మిమ్మల్ని చూడగానే మూర్ఛ వచ్చినంత పనైంది. అందమంటే ఏదో మామూలు అందం అనుకున్నాను గాని, ఇంతటి దివ్య సౌందర్యం ఉంటుందని నేనూహించలేదు. మిమ్మల్ని తొలి చూపులోనే ప్రేమించాను. అయితే మీ అన్నకి ప్రామిస్ యిచ్చాను గా- దాని మాటేవిటి? సరే. ఆ ప్రామిస్ సంగతలా వుంచండి. మీలాంటి అందగత్తెనుంచి అవమానం పొందడం కంటే ఏ నూతిలోనో, గోతిలోనో పడి చావడం మేలు. అంచేత చాలా జాగ్రత్తగా మసలుకుంటూ వచ్చాను. అనుకోకుండా నాకో చిన్న ఛాన్సు దొరికింది. సిగ్గులేకుండా రాస్తున్నందుకు మరేం అనుకోకండి. చేసినపాపం చెప్తే పోతుందట. నాకు మీరిచ్చిన గది కిటికీవుంది చూశారూ, అది మీ పెరటి వైపు తెరుచుకుంటుంది. అందుకే కాబోలు ఆ కిటికీకి దట్టమైన నీలి రంగు అద్దాలు బిగించి, తలుపు తెరవడానికి వీల్లేకుండా మేకులేసి బిగించేశారు. పెరట్లో ఏం జరుగుతుందో తెలియడానికి వీల్లేకుండా. అయితే కిటికీ అద్దంలో ఒకచోట రూపాయంత మేర అద్దం విరిగి ఖాళీ వుంది. ఏవీతోచక ఒకనాడు ఆ ఖాళీ లోంచిమీ పెరట్లోకి చూస్తున్నాను. ఇంతలో అమాంతం ఏం చూశానో తెల్సా! మీరు కేవలం తువ్వాలు మాత్రం కట్టుకొని, బాత్‌రూం నుంచి బైటికి రావడం. ఆ దృశ్యం చూడగానే నా బ్లడ్ ప్రెషర్ ఎంతకి జంపై వుంటుందో ఊహించండి చూద్దాం! సరే అక్కడ్నుంచి నా రీసెర్చల్లా ఏవిటో తెల్సా? తలుపు గడియ పెట్టుకొని గదిలో కూర్చుని విరిగిపోయిన అద్దం కంతలోంచి మీ పెరట్లోకి చూస్తూ కూర్చోడం. మీరు పెరట్లోకి వచ్చినప్పుడల్లా మీ సౌందర్యాన్ని తనివితీరా చూసేవాడిని. మీరు స్నానానికి ఎప్పుడు వెళ్తారా అని కాచుకూర్చునేవాణ్ణి.

చదవడం ఆపి కిటికీవైపు చూశాను. నిజంగానే కిటికీ అద్దంలో బెత్తెడు మేర ఖాళీ పడింది. "ఓరి రాస్కెల్, నువ్వు కూడా డర్టీ స్కౌండ్రల్‌వే నన్నమాట" అనుకున్నాను. సరే యింకా ఏం రాశాడో చూద్దామని ఉత్తరంవేపు చూశాను. సరే కళ్ళముందు అంతటి అతిలోక సౌందర్యరాశిని వుంచుకొని, ప్రేమించకుండా వుండడానికి నేనేం శుక మహర్షిని కాదు కదా! అయితే మిమ్మల్ని ప్రేమిస్తున్నానని, మీ కిష్టమైతే పెళ్ళి చేసుకుంటానని చెప్పడానికి ధైర్యం చాల్లేదు. ఇంతలో అమెరికా వెళ్ళడానికి నాకు పాస్‌పోర్టు వచ్చింది. మీ అన్నయ్యగాని ఊళ్ళో వుంటే, వాడి ద్వారా రాయబారం పంపించి వుండేవాడ్నేమో — కాని సమయానికి వాడు లేకుండాపోయేడు. అంచేత బయలుదేరేముందు స్వయంగానే నా గోల విన్నవించేసుకొని, మీరు సరే అంటే అమర సౌఖ్యాన్ని అనుభవించడానికి మీతోపాటుగా అమెరికా వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాను. అదే వుద్దేశ్యంతో మీ అభిప్రాయం తెలుసుకుందామని ఆవేళ సాయంత్రం డాబా మీది కొచ్చేను. మీరు కాస్తా చిరచిరలాడుతూ కసిరించేరు. ధైర్యం చాలక చెప్పలేకపోయాను పోనీ కిందికి పిలిచి, దీపాల వెల్తుర్లో మీ మనోభావాల్ని చదివితే బాగుంటుందేమోనని మిమ్మల్ని క్రిందికి రమ్మని రిక్వెస్ట్‌చేశాను ఒచ్చేరు. ఉగ్రస్వరూపిణిలా. నా మనస్సులోని వుద్దేశం పసిగట్టేసింది- అందుకే అలా వురిమి చూస్తోంది. ఇక నేనుగాని నా మనసులోని మాట బైటకక్కేనా, నానాతిట్లు తిట్టి, వీలైతే నా చెంప మీద ఒకటి తగిల్చిచ్చి మరీ వెళ్ళిపోతుంది. ఆఖరి రోజుల్లో అవమానం పడిపోవడం యెందుకని నిశ్చయించుకొని, ప్లేటు ఫిరాయించేశాను. అందుకనే అప్పుడు తడబడిపోతూ మాట మార్చి రిసెర్చి, థీసిస్, స్లైడ్స్, స్పెసిమన్ ఇలా ఏవేవో అవాకులు, చవాకులు వాగేను. ఇంతకీ నా ప్రేమని ఈ విధంగా నివేదించుకుంటున్నందుకు విచారంగా వుంది. నా మనసులో ఉద్దేశం దాచుకోడానికి వీలు పడక మీకు ఈవిధంగా ఉత్తరం రాసేను. మీరు తిడుతూ జవాబు రాయడానికి వీల్లేకుండా చేసుకున్నాన్లెండి. నా అడ్రస్ ప్రస్తుతానికి ఎవరికీ తెలీదు. నిజంగా మీరు తీవ్రంగా ప్రయత్నంచేసి నా అడ్రెస్ గాని తెలుసుకుంటే రెండు రకాల అభిప్రాయాలకి అవకాశముంటుంది. మీక్కూడా నన్ను పెళ్ళి చేసుకోవాలని కోరిక వుందని ఒకటి. దూరదేశంలో వున్న వాడ్నైనాసరే, కనీసం చేతుల్తో కాకపోయినా, తిట్లతోనేనా 'కసి' తీర్చుకోవాలనే "సేడిస్టిక్ ఏటిట్యూడ్" రెండోది.

నేనూ అందర్లాంటి మగాడ్నే- క్షమిస్తారు కదూ— శర్మ.

ఏడవాలో. నవ్వాలో తెలీలేదు. అంచేత కిటికీవైపు చూస్తూ అలా వుండిపోయాను.

